క్లుప్తంగా

బీఆర్ఎస్‌లో చేరిక

భువనగిరి : పట్టణానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు హీరేకార్ నాగరాజు మంగళవారం బీఆర్ఎస్ నాయకుడు కుంభం అనిల్ కుమార్‌రెడ్డి సమక్షంలో మంగళవారం బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

వడపర్తి కత్వ పరిశీలన

భువనగిరిటౌన్ : మండలంలోని వడపర్తి కత్వాన్ని మున్సిపల్ చైర్మన్ ఎనబోయిన ఆంజనేయులు మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కత్వ మరొక్క గేటును తెరిచి భువనగిరి చెరువు నిండే విధంగా చర్య తీసుకుంటున్నామని తెలిపారు.

నూతన కమిటీల ఎన్నిక

యాదగిరిగుట్ట రూరల్: మండలంలోని రామాజీపేట మధిర గ్రామమైన అహ్మద్ నగర్ కాంగ్రెస్ గ్రామ కమిటీని మంగళవారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా మొగిలిపాక అంజయ్య, ఉపాధ్యక్షుడిగా సందపల్లి సత్యనారాయణ, యూత్ అధ్యక్షుడిగా మొగిలిపాక రాజు, ఉపాధ్యక్షుడిగా పెరుమాండ్ల కుమార్, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా క్రాంతి నియమితులయ్యారు. కార్యక్రమంలో రామాజీపేట గ్రామశాఖ అధ్యక్షుడు కుండె సిద్దులు, క్రిష్ణస్వామి తదితరులు పాల్గొన్నారు.

ప్రెస్ క్లబ్ కమిటీ..

మోత్కూరు : మోత్కూరు ప్రెస్ క్లబ్ నూతన కమిటీని మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ప్రెస్ క్లబ్ గౌరవ సలహాదారులుగా కాయితాల నర్సిరెడ్డి, ఎలిమినేటి జహంగీర్, అధ్యక్షుడిగా ఎస్.ఎన్.చారి, ఉపాధ్యక్షుడిగా గుంటి అయిలయ్య, ప్రధాన కార్యదర్శిగా ఎం.ప్రదీప్‌శర్మ, సహాయ కార్యదర్శిగా పంగ నర్సింగరావు, కోశాధికారిగా దబ్బెటి సోంబాబు, కార్యవర్గ సభ్యులుగా కూరెళ్ల వెంకటేష్, ఈదునూరి కృష్ణ, కాపర్తి సైమన్, దబ్బెటి రమేష్, గాదెనబోయిన నాగరాజు, గుండు ప్రసాద్‌లను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ సభ్యులు అనిల్, వెంకన్న, షాకీర్, శ్రీనివాస్‌చారి, రాకేష్, శ్రీహరి, యాదగిరి, శ్రీనివాస్ రెడ్డి, వెంకట్, విష్ణు, మహేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

క్లాత్ అండ్ రెడీమేడ్ అసోసియేషన్ కమిటీ..


జిల్లా చంద్రయ్య

చౌటుప్పల్ : చౌటుప్పల్ క్లాత్ అండ్ రెడీమేడ్ అసోసియేషన్ సమావేశాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా జిల్లా చంద్రయ్య, ప్రధానకార్యదర్శిగా సుంకి గణేష్, కోశాధికారిగా దేవులపల్లి గణేశం, గౌరవ అధ్యక్షుడిగా జిల్లా భిక్షం, ఉపాధ్యక్షుడిగా గోశిక పాండు, సహాయకార్యదర్శిగా భాష్పాల జగదీష్, సభ్యులుగా పులిపాటి చిరంజీవి, యాదగిరి, కృష్ణ, రవి ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో శంకరయ్య, స్వామి, సత్యనారాయణ, నర్సింహ, అశోక్, సత్యనారాయణ, శ్యాంప్రసాద్, విజయశంకర్ పాల్గొన్నారు.

లబ్ధిదారుల ఎంపికను పారదర్శకంగా నిర్వహించాలి

మోత్కూరు : బీసీ కులవృత్తిదారులకు ప్రభుత్వం అందజేయనున్న రూ.లక్ష ఆర్థికసాయం లబ్ధిదారుల ఎంపికను పారదర్శకంగా నిర్వహించాలని చేనేత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుండు వెంకటనర్సు అన్నారు. మంగళవారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడారు. పేదల సంక్షేమం, అభివృద్ధి కోసం సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టామని చెప్పుకుంటున్న ప్రభుత్వం అర్హులైన లబ్ధిదారుల ఎంపికలో నిర్లక్ష్యం చేస్తుందన్నారు. సమావేశంలో చేనేత కార్మిక సంఘం నాయకులు జెల్లా నాన్‌దేవ్, వడ్డేపల్లి లక్ష్మణ్, జెల్ల సత్యనారాయణ, వీరయ్య పాల్గొన్నారు.


కొనసాగుతున్న దీక్ష

వలిగొండ : మండలంలోని వేములకొండ గ్రామాన్ని మండలం చేయాలని డిమాండ్ చేస్తూ అఖిలపక్షాల ఆధ్వర్యంలో చేపట్టిన నిరసన దీక్ష మంగళవారం కొనసాగింది. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. ప్రజల సౌకర్యార్థం వేములకొండను మండలం చేయాలని 368 రోజులుగా దీక్ష చేస్తున్న ప్రభుత్వం పట్టించుకోవడం లేదని విమర్శించారు. దీక్షలో ప్రజాప్రతినిధులు, అఖిలపక్ష నాయకులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

శిథిలావస్థలో ఉన్న భవనాలపై సమాచారం ఇవ్వాలి

భువనగిరిటౌన్: పట్టణంలో దెబ్బతిన్న, శిథిలావస్థలో ఉన్న భవనాలను గుర్తిస్తే సమాచారం ఇవ్వాలని మున్సిపల్ కమిషనర్ నాగిరెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. మున్సిపాలిటీ పరిధిలో ప్రమాదంలో ఉన్న భవనాలు గుర్తించి, సమాచారం ఇస్తే కూల్చివేస్తామన్నారు. సమాచారానికి 78931 77699ను సంప్రదించాలని కోరారు.

నిలిచిన రాకపోకలు


జూలూరు గ్రామ శివారులో ఏర్పాటు చేసిన బారికేడ్లు

భూదాన్‌పోచంపల్లి : జూలూరు–రుద్రవెల్లి గ్రామాల మధ్య ఉన్న లో లెవల్ బ్రిడ్జి పై నుంచి వరదనీరు ప్రవహిస్తుంది. దీంతో మంగళవారం జూలూరు గ్రామశివారులో రోడ్డుకు అడ్డంగా పోలీసులు బారికేడ్లను ఏర్పాటు చేశారు. దీంతో రాకపోకలు నిలిచిపోయాయి.

ఐదు తరగతులు.. ఒక్కడే టీచర్

- సిరిపురం ప్రాథమిక పాఠశాలలో వేధిస్తున్న ఉపాధ్యాయుల కొరత
- తగ్గుతున్న విద్యార్థుల సంఖ్య


ఐదు తరగతుల విద్యార్థులను ఒకే చోట కూర్చోబెట్టి పాఠాలు బోధిస్తున్న ఉపాధ్యాయుడు

రామన్నపేట: ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరత గ్రామీణ ప్రాంతాల్లోని పేద విద్యార్థుల పాలిట శాపంగా మారింది. రామన్నపేట మండలం సిరిపురం గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఐదు తరగతులకు ఒక్కడే ఉపాధ్యాయుడు ఉండడంతో విద్యార్థులకు నాణ్యమైన విద్య అందడం లేదు. ఒకప్పుడు ఈ పాఠశాలగా చుట్టుపక్కల గ్రామాల్లోని ప్రాథమిక పాఠశాలలకు కేంద్రంగా ఉండేది. ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు, సిబ్బంది వేతనాలు ఈ పాఠశాల నుండే చెల్లించేవారు. ఈ పాఠశాలలో ఒక ఎల్ఎఫ్ఎల్ హెడ్మాస్టర్, మూడు ఎస్‌జీటీ, ఒక సబార్డినేట్ పోస్టులు ఉండగా.. ప్రస్తుతం ఎల్ఎఫ్ఎల్ హెడ్మాస్టర్ పోస్టు ఖాళీగా ఉంది. మిగిలిన ముగ్గురు ఎస్‌జీటీలలో ఒకరు దీర్ఘకాలిక సెలవులో ఉండగా, మరొకరు 317 జీఓ కింద నల్లగొండకు బదిలీ అయ్యారు. ఆఫీసు సబార్డినేట్ జూన్ 30న రిటైర్డ్ అయ్యారు. ఇక పాఠశాలలో ఒక ఎస్‌జీటీ టీచర్ మాత్రమే విధులను నిర్వహిస్తున్నారు.

55మంది విద్యార్థులు..

ప్రస్తుతం పాఠశాలలో 55 మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారు. 1వ తరగతిలో 10మంది, 2వ తరగతిలో 8మంది, 3వ తరగతిలో 11మంది, 4వ తరగతిలో 10మంది, ఐదవ తరగతిలో 16మంది విద్యార్థులు ఉన్నారు. ఉపాధ్యాయుల కొరతతో పాఠశాలలో విద్యార్థుల సంఖ్య తగ్గిపోయింది. ఈ విద్యా సంవత్సరం ప్రారంభంలో 72 మంది విద్యార్థులు ఉండగా అది కాస్త 55కు పడిపోయింది. ఉపాధ్యాయుల కొరతతో సరైన బోధన జరగదని భావించిన తల్లిదండ్రులు ఆర్థికంగా భారమైనప్పటికీ తమ పిల్లలను ప్రైవేట్ పాఠశాలలకు పంపిస్తున్నారు. ఐదు తరగతులకు సంబంధించి పద్దెనిమిది సబ్జెక్ట్‌లను ఒక్కడే ఉపాధ్యాయుడు బోధించాల్సి వస్తోంది. విధిలేని పరిస్థితిలో ఒకే గదిలో ఐదు తరగతులను నిర్వహించాల్సి వస్తోంది. బోధనతో పాటు మధ్యాహ్న భోజన నిర్వహణ, అడ్మినిస్ట్రేషన్ వ్యవహారాలను ఒక్కడే నిర్వర్తించాల్సి వస్తోంది. దీంతో విద్యార్థులకు నాణ్యమైన విద్య అందక నష్టపోతున్నారు. విద్యాశాఖ అధికారులు స్పందించి సిరిపురం ప్రాథమిక పాఠశాలకు ఉపాధ్యాయులను నియమించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

రోజుకు రెండు, మూడు సబ్జెక్టులే..



ఐదు తరగతులను ఒకటి లేదా రెండు గదులలో కూర్చోబెట్టి పాఠాలు బోధిస్తున్నారు. ఉపాధ్యాయుడు క్లాస్ చెప్పిన అనంతరం వర్క్ ఇచ్చి పక్క గదిలోని మిగతా తరగతుల వారికి బోధిస్తారు. సార్ వచ్చేలోగా మేం మాకు ఇచ్చిన వర్క్‌ను పూర్తి చేస్తున్నాం. రోజుకు రెండు, మూడు సబ్జెక్టులు మాత్రమే బోధిస్తున్నారు.

– ఆవనగంటి వర్షిత, 5వ తరగతి

ఉపాధ్యాయులను నియమించాలి



నేను 2, 3 తరగతులలో ఉన్నప్పుడు మా పాఠశాలలో నలుగురైదుగురు టీచర్లు ఉండేవారు. అప్పుడు రోజూ క్లాసులు జరిగేవి. పై తరగతులకు వచ్చేసరికి ఉపాధ్యాయులు లేరు. మా స్నేహితులు కొంత మంది ఇక్కడ ఉపాధ్యాయులు లేరని ప్రైవేట్ పాఠశాలలకు వెళ్లారు. అధికారులు స్పందించి ఉపాధ్యాయులను నియమించాలి.

– బింగి శ్రీవర్షిత, 5వ తరగతి

స్పందించడం లేదు



పాఠశాలలోని ఉపాధ్యాయుల కొరత గురించి పలుమార్లు మండల సర్వసభ్య సమావేశంలో అధికారుల దృష్టికి తీసుకెళ్లాను. అయినప్పటికీ అధికారులు స్పందించడం లేదు. అప్పటికప్పుడు హామీ ఇస్తున్నారు. ఆ తర్వాత విస్మరిస్తున్నారు. ఒకే నెలలో ఇరవైమంది పిల్లలు తగ్గినా అధికారులోల చలనం లేదు. పరిస్థితి ఇలానే ఉంటే పిల్లల భవిష్యత్ దెబ్బతింటుంది.

– బడుగు రమేష్ ఎంపీటీసీ

పేదల పక్షపాతి బీఆర్ఎస్ ప్రభుత్వం


చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి

భూదాన్‌పోచంపల్లి : పేదల పక్షపాతి బీఆర్ఎస్ ప్రభుత్వం అని ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి అన్నారు. మంగళవారం హైదరాబాద్‌లోని క్యాంపు కార్యాలయం మండలంలోని వంకమామిడి గ్రామానికి చెందిన దాసరి శంకరయ్యకు మంజూరైన రూ.2.50 లక్షల ఎల్ఓసీని అందజేశారు. కార్యక్రమంలో ఎంపీపీ మాడ్గుల ప్రభాకర్‌రెడ్డి, వైస్ ఎంపీపీ పాక వెంకటేశ్, ఎంపీటీసీ బత్తుల మాధవిశ్రీశైలంగౌడ్, మాజీ ఎంపీటీసీ సత్యనారాయణ, బొడిగె మల్లయ్య, లింగస్వామి, వార్డుసభ్యులు సుర్వి శివ, చెక్క నర్సింహ, మచ్చ యాదగిరి, ఎల్లండి ప్రభాకర్, మచ్చ సురేశ్, దాసరి వెంకటేశ్, లింగస్వామి, ఆనంద్, యాదయ్య, రవి తదితరులు పాల్గొన్నారు.

కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిని విమర్శించడం హాస్యాస్పదం


సమావేశంలో మాట్లాడుతున్న మేడి రవిచంద్ర

రామన్నపేట : మచ్చలేని నాయకుడు ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిని కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి విమర్శించడం హాస్యాస్పదం అని టీపీసీసీ అధికార ప్రతినిధి మేడి రవిచంద్ర అన్నారు. మంగళవారం స్థానిక అతిథిగృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గ్రూపు రాజకీయాలకు ఆజ్యంపోసింది ఎవరో ఆత్మవిమర్శ చేసుకోవాలన్నారు. అధికారపార్టీ ఎమ్మెల్యే పనితీరును విమర్శించడానికి ధైర్యం లేక కోమటిరెడ్డిని బదనాం చేయడం తగదన్నారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. ఆయనవెంట మండల కాంగ్రెస్ మహిళా విభాగం అధ్యక్షురాలు గాదె శోభారాణి, నాయకులు బత్తుల నవీన్‌గౌడ్, గుండాల సతీష్, బండ లింగస్వామి, గోగు హరిప్రసాద్, పబ్బు వెంకటేష్, అప్పం గోయల్, మహేశ్వరం అశోక్, కోళ్ల గణేష్, గట్టు బాలు, క్రిష్ణ పాల్గొన్నారు.

రోజంతా ముసురు

యాదగిరిగుట్ట: వాతావరణంలో నెలకొన్న మార్పులతో యాదగిరిగుట్టలో మంగళవారం ఉదయం నుంచి రాత్రి వరకు ఎడతెరపి లేకుండా ముసురు పడింది. పట్టణంలోని పలు కాలనీల్లో రోడ్లు జలమయమయ్యాయి. దీంతో పట్టణ ప్రజలతో పాటు యాదాద్రి క్షేత్రానికి వచ్చే భక్తులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. వర్షం కారణంగా శ్రీస్వామిని దర్శించుకునేందుకు భక్తులు తక్కువ సంఖ్యలో వచ్చారు. పట్టణంలో పారిశుద్ధ్య సమస్యలు తలెత్తకుండా మున్సిపల్ శానిటరీ ఇన్‌స్పెక్టర్ కిరణ్‌బాబు ఎప్పటికప్పుడు పారిశుద్ధ్య పనులను పర్యవేక్షిస్తున్నారు.

సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం


గుండాల : కేసీఆర్ చిత్ర పటానికి పాలాభిషేకం చేస్తున్న వీఆర్ఏలు

బొమ్మలరామారం : వీఆర్ఏలకు పేస్కేల్ ఇవ్వనున్నట్లు ప్రభుత్వం ప్రకటించడం పట్ల హర్షం వ్యక్తం వీఆర్ఏలు మంగళవారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట సీఎం కేసీఆర్ చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు పసుల రమేష్, జిల్లా కన్వీనర్ దేవి రాజు, మండల అధ్యక్షుడు ఆకుల రవి, గోవర్ధన్, చరణ్ సింగ్, మల్లేష్, ప్రకాష్, నరేందర్, రజిత, రాధిక పాల్గొన్నారు.

అడ్డగూడూరు : వీఆర్ఏలను క్రమబద్ధీకరిస్తున్నట్లు ప్రభుత్వం ప్రకటించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ వీ వీఆర్ఏల సంఘం హక్కుల సాధన సమితి రాష్ట్ర కో–చైర్మన్ దాసరి వీరన్న ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం ఎదుట సీఎం కేసీఆర్ చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు మేకల యాదగిరి, వీరస్వామి, బాలస్వామి, కృష్ణ, వెంకన్న, మల్లేష్, చరణ్, మాధవి, సైదులు, స్వామి, నరేష్ పాల్గొన్నారు.

గుండాల : మండలంలోని వీఆర్ఏల సంఘం ఆధ్వర్యంలో మంగళవారం కేసీఆర్ చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో వీఆర్ఏలు భాస్కర్, శ్రీనివాస్, శివ, రాజు, శంకర్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో సీత్లా పండుగ


భువనగిరి : సీత్లా భవానీ ఆలయంలో పూజలు చేస్తున్న గూడూరు నారాయణ రెడ్డి


యాదగిరిగుట్టరూరల్ : వేడుకల్లో పాల్గొన్న గిరిజన మహిళలు,యువతులు

భువనగిరి : మండలంలోని రెడ్డి నాయక్ తండా పరిధిలోని మీట్‌తండాలో మంగళవారం సీత్లా పండుగను ఘనంగా నిర్వహించారు. సీత్లా భవానీ అమ్మవారిని బీజేపీ రాష్ట్ర నాయకుడు గూడూరు నారాయణరెడ్డి దర్శించుకు దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం వడపర్తి గ్రామంలో సర్పంచ్ ఎలిమినేటి కృష్ణారెడ్డి నిర్వహించిన ఎల్లమ్మ తల్లి కల్యాణ మహోత్సవంలో పాల్గొని పూజలు చేశారు. ఆయా కార్యక్రమాల్లో ఎంపీటీసీల ఫోరం జిల్లా అధ్యక్షులు గునుగుంట్ల కల్పనశ్రీనివాస్‌గౌడ్, కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఫక్కీర్ రాజేందర్‌రెడ్డి, భగవాన్ నాయక్, రామోజీనాయక్, లాల్‌నాయక్, సురేష్ నాయక్, రామ్‌జీ,భాస్కర్, కవిత, సుశీల, కమలమ్మ, మహేశ్వరి పాల్గొన్నారు.

లప్పానాయక్ తండాలో..

యాదగిరిగుట్ట రూరల్: మండలంలోని లప్పానాయక్ తండాలో సీత్లా భవాని పండుగ వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఆటపాటలతో గ్రామస్తులంతా కలిసి డప్పు వాయిద్యాలతో సీత్లా భవాని అమ్మ వారిని ప్రతిష్ఠించిన చోటుకు వెళ్లి మొక్కులను చెల్లించుకున్నారు. కార్యక్రమంలో సర్పంచ్ దీరావత్ బుజ్జి శంకర్, ఉపసర్పంచ్ మంక్యానాయక్, దీరావత్ భరత్, రవికాంత్, బిచ్యానాయక్, సురేష్, భాస్కర్ పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

రామన్నపేట : మండలంలోని లక్ష్మాపురం గ్రామానికి చెందిన యాదగిరికి రూ. 60వేలు, శోభనాద్రిపురానికి చెందిన కడారి మానసకు రూ. 42వేల చొప్పున ఎంపీ కోమటి రెడ్డి వెంకట్‌రెడ్డి సహకారంతో సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి మంజూరైన చెక్కులను మంగళవారం కాంగ్రెస్ నాయకులు అందజేశారు. కార్యక్రమంలో నవీన్‌కుమార్‌గౌడ్, కడారి శ్రీను, నాగిరెడ్డి, సతీష్, మత్స్యగిరి పాల్గొన్నారు.

పలువురికి ఆర్థికసాయం అందజేత

చౌటుప్పల్ : ఆయప్ప దేవాలయ వాచ్‌మెన్ దానయ్య ఇటీవల అనారోగ్యంతో బాధపడుతున్నాడు. అయ్యప్పస్వామి దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం రూ. 65వేల నగదును అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు బొబ్బిళ్ల మురళి, గోవర్ధన్‌రెడ్డి, చింతల సాయిలు, కామిశెట్టి భాస్కర్, శంకర్, రాము, సుక్క సుదర్శన్, మెండె మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

అడ్డగూడూరు : జాతీయ స్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైన మండలానికి చెందిన నిలేష్, శ్రీకాంత్ ప్రసన్నలకు మంగళవారం ఎమ్మెల్యే గాదరి కిశోర్ కుమార్ సమకూర్చిన రూ. 30 వేల ఆర్థికసాయాన్ని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కొమ్మిడి ప్రభాకర్ రెడ్డి, ఎంపీపీ దర్శనాల అంజయ్య అందజేశారు. కార్యక్రమంలో జనార్దన్‌రెడ్డి, దేవగిరి, విద్యాసాగర్, పరమేష్, అరవింద్, రమేష్, రవి పాల్గొన్నారు.

గుండాల : ఇటీవల మృతిచెందిన మండల కేంద్రానికి శ్రీ పతి మధు కుటుంబానికి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థులు మంగళవారం రూ.52 వేల ఆర్థికసాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోఆప్షన్ సభ్యుడు ఎండీ ఖలీల్, మండల కోఆప్షన్ సభ్యుడు ఎండీ.షర్ఫోద్దీన్, పూర్వ విద్యార్థులు చిందం ప్రకాష్, శంకర్, రమేష్, శ్రీహరి, ఆంజనేయులు పాల్గొన్నారు. నూనెగూడెం పంచాయతీలో పని చేస్తూ ఇటీవల గుండె పోటుతో మృతి చెందిన పాలడుగు అరవింద్ కుటుంబానికి మండల పరిషత్ సిబ్బంది మంగళవారం రూ.12 వేల ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో ఎంపీడీఓ శ్రీనివాసులు, ఎంపీఓ జనార్దన్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

ఎన్నికల నిర్వహణపై బీఎల్ఓలకు శిక్షణ

అడ్డగూడూరు : మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో మంగళవారం డిప్యూటీ తహసీల్దార్ శ్రీ కాంత్ అధ్వర్యంలో బీఎల్ఓలకు ఎన్నికల నిర్వహణపై శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో తహసీల్దార్ దశరథ నాయక్ డిప్యూటీ తహసీల్దార్ సత్యనారాయణ, ఏఎస్ఓ శ్రీనివాస్, బీఎల్ఓలు దాసరి వీరన్న, యాదగిరి, వీరస్వామి, సుజాత పాల్గొన్నారు.

వీల్ చైర్ అందజేత

మోత్కూరు : మండలంలోని పాలడుగు గ్రామానికి చెందిన పారుపల్లి నాగరాజు కుమారుడు పారుపల్లి చంద్రశేఖర్ కండరాల సంబంధించి వ్యాధితో బాధపడుతున్నాడు. ఇటీవల చంద్రశేఖర్ రెండు కాళ్లు పనిచేయడం లేదు. మంగళవారం పాటిమట్ల గ్రామానికి చెందిన రాజమాత ఫౌండేషన్ ఆధ్వర్యంలో వీల్ చైర్‌ను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉదయ్‌రెడ్డి, మనోజ్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

మణిపూర్‌లో శాంతి భద్రతలు కాపాడాలి

చౌటుప్పల్ : మణిపూర్‌లో శాంతి భద్రతలను కాపాడాలని డిమాండ్ చేస్తూ సీపీఐ ఆధ్వర్యంలో మంగళవారం పట్టణ కేంద్రంలో నిరసన ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో గాలయ్య, శ్రీనివాస్, భాస్కర్, మోహన్‌రెడ్డి, సంజీవ, సత్యం పాల్గొన్నారు.

రాంప్రసాద్‌కు సన్మానం

చౌటుప్పల్ : ఈ నెల 22, 23 తేదీల్లో బెంగళూరులో జరిగిన జాతీయ స్థాయి తైక్వాండో పోటీల్లో స్థానిక మోడల్ స్కూల్ విద్యార్థి ప్రజాపత్ రాంప్రసాద్ పాల్గొని బంగారు పతకం సాధించాడు. మంగళవారం పాఠశాల ప్రిన్సిపల్ కె.దీప, కోచ్ శివసాయి ఆధ్వర్యంలో రాంప్రసాద్‌ను సన్మానించారు.

సోలార్ రూఫ్‌టాప్‌ల ఏర్పాటుపై అవగాహన

రామన్నపేట : మండలంలోని వెల్లంకి గ్రామంలో సోలార్ రూఫ్‌టాప్‌ల ఏర్పాటుపై మంగళవారం మండల మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ ఎడ్ల మహేందర్‌రెడ్డి మాట్లాడుతూ సబ్సిడీ రుణాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో స్త్రీ నిధి డీఎం పాండురంగారావు, ఎంపీటీసీ ఎర్రోళ్ల లక్ష్మమ్మ, ఏపీఎం రాంప్రసాద్, ఆర్‌ఎం రామక్రిష్ణారావు, సీసీలు మహేష్, శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి


మోత్కూరు : భిక్షాటన చేసి నిరసన తెలుపుతున్న పంచాయతీ కార్మికులు

రామన్నపేట : తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ పంచాయతీ కార్మికులు చేపట్టిన సమ్మె మంగళవారం కొనసాగింది. సమ్మెలో భాగంగా పంచాయతీ కార్మికులు బోనం తయారుచేసి ఊరేగింపుగా తీసుకెళ్లి రేణుకా ఎల్లమ్మ అమ్మవారికి సమర్పించారు. ఈ కార్యక్రమంలో నకిరేకంటి రాము, శ్రీనివాస్, బాబు, నర్సింహ, స్వామి, యాదయ్య, మహేష్, నవీన్, నాగరాజు, సాయిలు, మత్స్యగిరి, సైదులు, మారయ్య, నర్సింహ, లావణ్య, భాగ్య లక్ష్మమ్మ రమేష్ పాల్గొన్నారు.

పంచాయతీ కార్మికుల భిక్షాటన

మోత్కూరు : పంచాయతీ కార్మికులు తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఎంపీడీఓ కార్యాలయం ఎదుట చేపట్టిన సమ్మె మంగళవారం కొనసాగింది. సమ్మెలో భాగంగా మున్సిపల్ కేంద్రంలోని మెయిన్ రోడ్డు వెంట పలు దుకాణాలు, వ్యాపార సంస్థల్లో భిక్షాటన నిర్వహించి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్మికుల సంఘం జిల్లా కార్యవర్గ సభ్యుడు సూరారం భాస్కర్, సూరారం నాగయ్య, మహేష్, సైదులు, బుచ్చయ్య, సుదర్శన్, మల్లేష్, ధనుంజయ్, యాదగిరి, బుగ్గమ్మ, ఎల్లమ్మ, శైలజ, లక్ష్మి, ఎల్లయ్య, సోమయ్య, కృష్ణ పాల్గొన్నారు.

రాజాపేట : తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ మండల పరిషత్ కార్యాలయం ఎదుట నిర్వహిస్తున్న సమ్మె మంగళవారం కొనసాగింది. ఈ కార్యక్రమంలో వేముల హేమలత, కృష్ణబాయ్, సుగుణమ్మ, లక్ష్మి, చిత్తారమ్మ, గంగమ్మ, సుజాత, బాలమ్మ, నీలమ్మ, ఎల్లమ్మ, మనెమ్మ, రేణుక, వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

చౌటుప్పల్ : గ్రామ పంచాయితీ కార్మికుల సమ్మె మంగళవారం కొనసాగింది. సమ్మెకు సహస్ర ఫౌండేషన్ చైర్మన్ చినుకని శివప్రసాద్ సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో పద్మారెడ్డి, యాదగిరి, శ్రీను, పాపయ్య పాల్గొన్నారు.

సంస్థాన్ నారాయణపురం: సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ పంచాయతీ కార్మికులు చేపట్టిన సమ్మె మంగళవారం కొనసాగింది. సమ్మెలో భాగంగా సీఐటీయూ, జీపీ కార్మికులు కలిసి ఎంపీడీఓ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు దోనూరి నర్సిరెడ్డి, సిలువేరు రంగయ్య, రాచకొండ కృష్ణ, కొంగరి మారయ్య, బాలకృష్ణ, యాదయ్య, వెంకటేశం, భిక్షపతి, సైదులు, లక్ష్మయ్య పాల్గొన్నారు.

వలిగొండ : సమస్యలు పరిష్కరించాలని పంచాయతీ కార్మికులు చేపట్టిన సమ్మె మంగళవారం కొనసాగింది. కార్యక్రమంలో కార్మికుల సంఘం రాష్ట్ర నాయకుడు వడ్డెబోయిన వెంకటేశం, పొట్ట యాదమ్మ, ఎడవెల్లి ఎల్లమయ్య, ఐలయ్య స్వామి ,సూరారం మధు, స్వామి,రాజు, కౌసల్య, నిర్మల ,లక్ష్మమ్మ, సురేందర్, నరసింహ పాల్గొన్నారు

తుర్కపల్లి: తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ పంచాయతీ కార్మికులు చేపట్టిన సమ్మె మంగళవారం కొనసాగింది. సమ్మెలో భాగంగా మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి పంచాయతీ కార్మికులు వినతి పత్రం అందజేసి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్మికుల సంఘం అధ్యక్షుడు పల్లెపాటి లక్ష్మీనర్సయ్య , ఉపాధ్యక్షుడు ఎరుకల స్వామిగౌడ్, శ్రీశైలం, శేఖర్, క్రిష్ణ, ప్రశాంతి, మల్లేశ్, బాలాజీ, బాచ్య, గోవింద్, పద్మ, పోచమ్మ, కరుణాకర్, క్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.

విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి


బొమ్మలరామారం : వినతిపత్రం అందజేస్తున్న ఉపాధ్యాయ సంఘం నాయకులు

బొమ్మలరామారం : ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యలు పరిష్కారించాలని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర కార్యదర్శి సి.వి శ్రీనివాస్ అన్నారు. మంగళవారం ఆ సంఘం ఆధ్వర్యంలో తహసీల్దార్ పద్మసుందరికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం అధ్యక్ష, కార్యదర్శులు వెంకటేశ్వర్లు, నర్సింహ, జిల్లా ఉపాధ్యక్షుడు వెంకటేశ్వర రావు, స్వామి, కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూరు(ఎం): ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ టీపీయూఎస్ ఆధ్వర్యంలో మంగళవారం తహసీల్దార్ ఎం. జయమ్మకు వినతి పత్రం అందచేశారు. అనంతరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కొత్తకొండ శ్రీధర్, కొమిరెల్లి భాస్కర్‌రెడ్డి, మండల శాఖ అధ్యక్షుడు పుట్ట హరి ప్రసాద్, కర్నదీప్తి పాల్గొన్నారు.

సమస్యలపై ఉద్యమిస్తాం

భువనగిరిటౌన్ : స్థానిక సమస్యలపై ఉద్యమిస్తామని సీపీఎం జిల్లా కార్యదర్శి ఎండీ జహంగీర్ అన్నారు. పట్టణంలోని సుందరయ్య భవన్‌లో మంగళవారం సీపీఎం జిల్లా వర్క్ షాప్‌ను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నర్సింహ, అనురాధ, నర్సింహులు, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

పండ్ల తోటల పెంపకానికి దరఖాస్తుల ఆహ్వానం

భూదాన్‌పోచంపల్లి : మండలంలోని ఎస్సీ, ఎస్టీ, సన్నకారు రైతులు పండ్ల తోటల పెంపకం కోసం దరఖాస్తు చేసుకోవాలని ఎంపీడీఓ బాలశంకర్ తెలిపారు. మండలపరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు, ఉపాధిహామీ సిబ్బందితో మంగళవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఎస్సీ, ఎస్టీ రైతులకు వందశాతం, ఇతరులకు 90శాతం సబ్సిడీ ఉంటుందని తెలిపారు. ఆసక్తి కలిగిన రైతులు వెంటనే దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఈ నెల 31 తేదీలోగా లబ్ధిదారులను ఎంపిక చేస్తామన్నారు. సమావేశంలో ఎంపీఓ మాజిద్, ఏపీఓ కృష్ణమూర్తి, సూపరింటెండెంట్ చంద్రమౌళి పాల్గొన్నారు.

సంస్థాన్ నారాయణపురం: పండ్ల తోటల పెంపకానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని ఎంపీడీఓ రాములు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, చిన్న, సన్న కారు రైతులు దరఖాస్తు చేసుకోవాలన్నారు. దరఖాస్తులను ఈ నెల 31వ రకు ఏఈఓలకు అందజేయాలన్నారు.

ఇనుప విద్యుత్ స్తంభాలను తొలగించాలని వినతి

ఆలేరురూరల్ : పట్టణ కేంద్రంలోని బీరప్ప ఆలయ సమీపంలో ప్రమాదకరంగా ఉన్న ఇనుప స్తంభాలను తొలగించాలని కోరుతూ కురుమ సంఘం అధ్యక్షుడు ఎగ్గిడి లక్ష్మణ్ ఆధ్వర్యంలో మంగళవారం ఆలేరు ఎమ్మెల్యే గొంగిడి సునీతకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆత్మ చైర్మన్ జల్లి నర్సింహులు, మార్కెట్ కమిటీ డైరక్టర్ పత్తి వెంకటేష్, దయ్యాల సంపత్ జూకంటి ఉపేందర్, శ్రీశైలం, రాంమూర్తి, భరత్ పాల్గొన్నారు.

బస్సు సౌకర్యం కల్పించాలని వినతి

రామన్నపేట : మండలకేంద్రం నుంచి వెల్లంకి గ్రామం మీదుగా హైదరాబాద్ వరకు బస్సు సౌకర్యం కల్పించాలని కోరుతూ వెల్లంకి సర్పంచ్ ఎడ్ల మహేందర్‌రెడ్డి మంగళవారం హయత్‌నగర్ డిపో మేనేజర్ రఘుకు వినతిపత్రం అందజేశారు. ఆయనవెంట ఎడ్ల శ్రీధర్‌రెడ్డి, జగన్‌మోహన్‌రెడ్డి, నర్సిరెడ్డి, కనుతాల నర్సిరెడ్డి పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ధర్మభిక్షం సేవలు మరువలేనివి

ఆలేరురూరల్ : బడుగు, బలహీన వర్గాల అభివృద్ధికి ధర్మభిక్షం చేసిన సేవలు మరువలేనివని సీపీఐ జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు అన్నారు. మంగళవారం ఆలేరు పట్టణ కేంద్రంలోని సీపీఐ కార్యాలయంలో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. అనంతరం ధర్మభిక్షం విగ్రహ ఏర్పాటుకు స్థలాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో చెక్క వెంకటేష్, అయిలి సత్తయ్య, కనకయ్య పాల్గొన్నారు.

స్టోన్ క్రషర్లపై చర్య తీసుకోవాలి

బొమ్మలరామారం : నిబంధనలకు విరుద్ధంగా నడుపుతున్న స్టోన్ క్రషర్లపై చర్య తీసుకోవాలని ప్రజా సంఘాల జేఏసీ కన్వీనర్ మైలారం జంగయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో జరిగిన జేఏసీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో వట్టిపల్లి సుదర్శన్, మైలారం ఆశయ్య, ఊట్ల రమేష్, సుంచు యాదగిరి, సల్లా భిక్షపతి, మైలారం సుదర్శన్, నర్సింహ, రాజు, రాంబాబు, రాజు, సత్యనారాయణ, స్వామి, ప్రదీప్ కుమార్, రవి పాల్గొన్నారు.

నాణ్యమైన భోజనం అందించాలి

ఆలేరురూరల్ : విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని ఎస్ఎస్‌యూఐ మండల అధ్యక్షుడు సుంకరి విక్రమ్ అన్నారు. మండలంలోని గొలనుకొండ గ్రామంలో ప్రైమరీ, ఉన్నత పాఠశాలను ఎస్ఎస్‌యూఐ నాయకులు సందర్శించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు జల్లి నాగరాజు, పరమేష్, రవి, గణేష్, నవీన్ ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు మరమ్మతులు చేపట్టాలి


నాట్లు వేసి నిరసన తెలుపుతున్న నాయకులు

అడ్డగూడూరు : మండల కేంద్రం నుంచి చౌల్లరామారం వరకు రోడ్డు మరమ్మతులు చేపట్టాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు బుర్రు అనిల్ డిమాండ్ చేశారు. మంగళవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో నిలిచిన వర్షపు నీటిలో నాట్లు వేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు తోటకూరి చింటూ, బన్నీ పాల్గొన్నారు.

విద్యార్థులు క్రీడల్లో రాణించాలి

సంస్థాన్ నారాయణపురం: విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి కుమారుడు శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. మండలంలోని ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులకు మంగళవారం క్రీడా సామగ్రిని అందజేశారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ వీరమళ్ల భానుమతి, సర్పంచ్‌లు భిక్షపతి, సుర్వి యాదయ్య, దోనూరి జైపాల్‌రెడ్డి, ఈసం యాదయ్య పాల్గొన్నారు.


క్రీడా సామగ్రి అందజేస్తున్న శ్రీనివాస్‌రెడ్డి

గుంతల రోడ్డుకు మరమ్మతులు


గుంతలు పూడ్చివేస్తున్న ఎంపీటీసీ నవీన్ కుమార్

తుర్కపల్లి: భువనగిరి నుంచి గజ్వేల్‌కు వెళ్లే ప్రధాన రహదారిపై ఏర్పడిన గుంతలతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. వాసాలమర్రి ఎంపీటీసీ పలుగుల నవీన్‌కుమార్ మంగళవారం తన సొంత నిధులతో రోడ్డుపై మొరం పోయించి మరమ్మతులు చేయించారు. గుంతలను పూడ్చిన ఎంపీటీసీని పలువురు అభినందించారు.